


# విరోధముగా

**మూలవాక్యము:- యోహా 13:18**
మిమ్మునందరిని గూర్చి నేను చెప్పు లేదు. నేను ఏర్పరచుకొనిన వారిని ఎరుగుదును గాని నాతో కూడ భోజనము చేయువాడు నాకు విరోధముగా తన మడమ యెత్తెను అను లేఖనము నెరవేరుటకై యీలాగు జరుగును.

**ప్రవచనము:-**
కీర్త 41:9 నేను నమ్ముకొనిన నా విహితుడు నా యింట భోజనము చేసిన వాడు. నన్ను తన్నుటకై తన మడిమె నెత్తెను.

**"విరోధముగా" వ్యతిరేఖంగా, ప్రవర్తించడం అని అర్థం. పరిశుద్ధ గ్రంధంలో ఎవరెవరు ఎవరెవరికి విరోధముగా కార్యాలు చేశారో వాక్యములో గమనిద్దాం.**

- **దేవుడు ఎవరికి - విరోధి**

**1. యెహోవా ఇశ్రాయేలీయుల విరోధులకు విరోధి:- నిర్గమ 23:22**
అయితే నీవు ఆయన మాటను జాగ్రత్తగా విని నేను చెప్పినది యావత్తు చేసిన యెడల నేను నీ శత్రువులకు శత్రువును నీ విరోధులకు విరోధియునై యుందును.

**2. మాట వినని ప్రవక్తలకు (సేవకులకు) యెహోవా విరోధి:- సంఖ్యా 22:22**
అతడు వెళ్లుచుండగా దేవుని కోపము రగులుకొనెను; యెహోవా దూత అతనికి విరోధియై త్రోవలో నిలిచెను. అతడు తన గాడిదనెక్కి పోవుచుండగా అతని పనివారు ఇద్దరు అతనితో కూడ నుండిరి.

**3. శపితమైన వాటిని ఆశించే వారికి యెహూవా విరోధి:-**
**యెహో 7:1:శపితమైన దాని విషయములో** ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసిరి. ఎట్లనగా యూదా గోత్రములో జెరాహు మునిమనుమడును జబ్ది మనుమడును కర్మీకుమారుడనైన ఆకాను శపితము చేయబడిన దానిలోకొంత తీసికొనెను. గనుక యెహోవా ఇశ్రాయేలీయుల మీద కోపించెను.
**యెహో 7:11** ఇశ్రాయేలీయులు **పాపము చేసియున్నారు నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు. శపితమైన దాని కొంత తీసుకొని, దొంగిలి బొంకి తమ సామానులో దాని ఉంచుకొనియున్నారు.**
**యెహో 7:20** ఆకాను యెహోషువతో ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము.

**4. యెహోవా గర్విష్ఠులకు విరోధి:-**
**యిర్మి 50:31:- ప్రభువును సైన్యములకధిపతియునగు యెహూవా వాక్కు ఇదే- గర్విష్ఠుడా, నేను నీకు విరోధినై యున్నాను. నీ దినము వచ్చుచున్నది. నేను శిక్షించు కాలము వచ్చుచున్నది**

**2సమూ 22:28–**శ్రమపడు వారిని నీవు రక్షించెదవు గర్విష్ఠులకు విరోధివై వారిని అణచి వేసెదవు.
లూకా 1:51:– ఆయన తన బాహువుతో పరాక్రమము చూపెను వారి హృదయముల ఆలోచన విషయమై గర్విష్ఠులను చెదరగొట్టెను

**5. దేవునిని, దేవుని ప్రజలను విడిచి వెళ్లిన వారికి విరోధి:– రూతు 1:13**

వారు పెద్దవారగువరకు వారి కొరకు మీరు కనిపెట్టుకొందురా? మీరు వారి కొరకు కనిపెట్టుకొని పురుషులు లేక యొంటిరికత్తెలై యుందురా? నా కుమార్తెలారా, అది కూడదు; యెహోవా నాకు విరోధియాయెను; అది మిమ్మును నొప్పించినంత కంటె నన్ను మరి యెక్కువగా నొప్పించినదని వారితో చెప్పెను.

**6. కీడు చేయు వారికి ప్రభువు విరోధి:–** 1పేతు 3:12

ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థన వైపునకు ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయు వారికి విరోధముగా ఉన్నది.

- **దేవునికి విరోధమైన కార్యాలు ఏమిటి:–**

**1. పర స్త్రీలతో పాపము చేయుట దేవునికి విరోధము:– ఆది 39:9**

నీవు అతని భార్యవైనందున నిన్ను తప్ప మరి దేనిని నాకప్పగింపక యుండలేదు. కాబట్టి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని తన యజమానుని భార్యతో అనెను.

**2. సహోదరులకు విరోధముగా పాపము చేయుట దేవునికి విరోధము:– 1కొరింథీ 8:12**

ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుటవలనను మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగుచున్నారు.

**3. తన్ను తాను గొప్ప చేసికొనుట దేవునికి విరోధము:–** యిర్మీ 48:26

మోయాబు యెహోవాకు విరోధముగా తన్ను తాను గొప్ప చేసికొనెను. దాని మత్తిల్లజేయుడి మోయాబు తన వమనములో పొర్లుచున్నది. అది అపహాస్యము నొందును.

- **దేవునికి విరోధముగా నిలిచిన వారెవరు:–**

**1. భూరాజులు యెహోవా అభిషిక్తునికి విరోధముగా నిలుచుట:– కీర్త 2:3**

భూరాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికిని విరోధముగా నిలువబడుచున్నారు. ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు.

**2. హేరోదు, పొంతి పిలాతు, అన్యజనులు, ఇశ్రాయేలీయులు యేసయ్యకు విరోధముగా కూడుట:– అపొ.కా 4:28**

వాటి నన్నిటిని చేయుటకై నీవు అభిషేకించిన నీ పరిశుద్ధ సేవకుడైన యేసునకు విరోధముగా హేరోదును పొంతి పిలాతును అన్యజనులతోను ఇశ్రాయేలు ప్రజలతోను ఈ పట్టణమందు నిజముగా కూడుకొనిరి.

**3. పరిసయ్యులు యేసయ్యకు విరోధముగా ఆలోచించుట:– మత్త 12:14**

అంతట పరిసయ్యులు వెలుపలికి పోయి, ఆయనను ఏలాగు సంహరింతుమా అని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి.

**4. ప్రధానయాజకులు యేసయ్యకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదకుట:- మత్త 26:59**
ప్రధానయాజకులును, మహా సభవారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెదకుచుండిరి.

**5. అంత్య దినముల సూచన:- దాని 7:25**
ఆ రాజు మహోన్నతునికి విరోధముగా మాటలాడుచు మహోన్నతుని భక్తులను నలుగగొట్టును; అతడు పండుగ కాలములను న్యాయపద్ధతులను నివారణ చేయ బూనుకొనును; వారు ఒక కాలము కాలములు అర్థకాలము అతని వశమున నుంచబడుదురు.

- **ఇంకా ఎవరెవరు ఎవరెవరికి విరోధముగా ఉన్నారు?**

**1. సహోదరులందరికి విరోధి:- (ఇష్మాయేలు)**
**ఆది 16:12–** అతడు అడవి గాడిద వంటి మనుష్యుడు. అతని చెయ్యి అందరికిని అందరి చేతులు అతనికి ని విరోధముగా ఉండును. అతడు తన సహోదరులందరి యెదుట నివసించునని దానితో చెప్పగా

**2.ఇశ్రాయేలకు విరోధులు:-(అమ్మోనీయులు, మోయాబీయులు) ద్వితి 23:49**
ఏలయనగా మీరు ఐగుప్తులో నుండి వచ్చుచుండగా వారు అన్నపానములు  తీసికొని మిమ్మును ఎదుర్కొన రాక, నిన్ను శపించుటకు బహుమానము నిచ్చి నదుల యరాములోని పెతోరులో నుండి నీకు విరోధముగా బెయోరు కుమారుడైన బిలామును పిలిపించిరి.

**3. యూదులకు విరోధి:- (హామాను) ఎస్తే 8:3**
మరియు ఎస్తేరు రాజు ఎదుట మనవి చేసికొని అతనని పాదముల మీద పడి, అగాగీయుడైన హామాను చేసిన కీడును అతడు యూదులకు విరోధముగా తలంచిన యోచనను వ్యర్థపరచుడని కన్నీళ్లతో అతని వేడుకొనగా

**ఎస్తేరు 9:25** ఎస్తేరు, రాజు ఎదుటికి వచ్చిన తరువాత రాజు, అతడు యూదులకు **విరోధముగా తలపెట్టిన చెడు యోచన** తన తల మీదికే వచ్చునట్లుగా చేసి, వాడును వాని కుమారులును ఉరికొయ్య మీద ఉరి తీయబడునట్లుగా ఆజ్ఞ  వ్రాయించిఇచ్చెను.

**4. ప్రవక్తకు స్వంత కుటుంబీకులే విరోధులు:-**
**సంఖ్యా 12:1,8–**మోషే కూషు దేశపు స్త్రీని పెండ్లి చేసికొనియుండెను.గనుక అతడు పెండ్లి చేసికొనిన ఆ  స్త్రీని బట్టి **మిర్యాము అహరోనులు అతనికి విరోధముగా మాటలాడిరి.** నేను గూఢభావములతో కాదు, దర్శనమిచ్చి ముఖాముఖిగా అతనితో మాటలాడుదును; అతడు యెహోవా స్వరూపమును నిదానించి చూచును. కాబట్టి నా సేవకుడైన **మోషేకు విరోధముగా మాటలాడుటకు మీరేల భయపడలేదనెను.**

కూషు దేశస్థులు అనగా నీగ్రో జాతి వారు. అందగాడు సుందరుడైన మోషె కారు నలుపు, పొట్టి వెంట్రుకలు, వాచిన పెదవులతో అందవిహీనంగా వుండే స్త్రీని వివాహము చేసుకోవటం సహించలేదు. సరియైన జోడి కాదనుకున్నారేమో కాని వారు కూడా దేవుని ప్రణాళికలో వున్నారు అన్న సంగతి మరిచారు.

**5. యిర్మీయా ప్రవక్తకు వ్యతిరేఖంగా:- (యాజకులు, ప్రవక్తలు)**
**యిర్మియా 26:11–** యాజకులును ప్రవక్తలును అధిపతులతోను సమస్త ప్రజలతోను ఈలాగనిరి.మీరు చెవులారా వినియున్న ప్రకారము, ఈ మనుష్యుడు ఈపట్టణమునకు **విరోధముగా** ప్రవచించుచున్నాడు గనుక ఇతడు మరణమునకుపాత్రుడు.

**6. పరలోకమునకు విరోధమైన పాపము:- (తప్పి పోయిన కుమారుని ఒప్పుకోలు)**

**లూకా 15:18-** నేను లేచి నా తండ్రి యొద్దకు వెళ్లి- తండ్రి **నేను పరలోకమునకు విరోధముగాను** నీ ఎదుటను పాపము చేసితిని.

**7. పౌలును గూర్చిన నిందారోపణ:-(పరిశుద్ధ స్థలమునకు విరోధి)**

**అపో.కా 21:28 -** ఇశ్రాయేలీయులారా, సహాయము చేయరండి; ప్రజలకును ధర్మశాస్త్రమునకును ఈ స్థలమునకును **విరోధముగా** అందరికిని అంతటను బోధించుచున్నవాడు వీడే. మరియు వీడు గ్రీసు దేశస్థులను దేవాలయములోనికి తీసికొని వచ్చి యీ పరిశుద్ధ స్థలమును అపవిత్రపరచియున్నాడని కేకలు వేసిరి.

**8. ధర్మ విరోధి:- ధర్మము అనగా ధర్మశాస్త్రము లేక దేవుడిచ్చిన ఆజ్ఞలు, ధర్మవిరోధమనగా వాటికి విరోధ ముగా అని అర్థం.**

**2థెస్స 2:7,8 :ధర్మవిరోధ** సంబంధమైన మర్మము ఇప్పటికే క్రియ చేయుచున్నది గాని, యిది వరకు అడ్డగించుచున్న వాడు మధ్య నుండి తీసివేయబడు వరకే అడ్డగించును. అప్పుడా **ధర్మవిరోధి** బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటియూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును.

**9. శరీరము, ఆత్మ పరస్పరము ఒకదానికొకటి విరోధము:- గలతీ 5:17**

**శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా** అపేక్షించును.ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగ ఉన్నవి గనుక మీరేవి చేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.

- **విశ్వాసులు దేనికి విరోధముగా ఉండకూడదు:-**

**1. సత్యమునకు విరోధముగా మాటలాడకూడదు:- యాకో 3:14**

అయితే మీ హృదయములలో సహింపనలవి కాని (చేదైన) మత్సరమును వివాదమును ఉంచుకొనిన వారైతే అతిశయపడవద్దు. **సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు.**

**2. సహోదరులు ఒకనికి విరోధముగ ఒకడు మాటలాడకూడదు:-**

**సహోదరులారా, ఒకనికి విరోధముగా ఒకడు మాటలాడకుడి.** తన సహోదరుని విరోధముగా మాటలాడి తన సహోదరునికి తీర్పు తీర్చువాడు ధర్మశాస్త్రమునకు వ్యతిరేకముగా మాటలాడి ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చుచున్నాడు. నీవు ధర్మశాస్త్రమునకు తీర్పు తీర్చిన యెడల ధర్మశాస్త్రమును నెరవేర్చువాడవు కాకన్యాయము విధించు వాడవైతివి (తీర్పరివైతివి).

**3.దేవునికి విరోధముగా పాపము చేయకుండా దేవుడే అడ్డగించిన సందర్భము:- ఆది 20:6**

అందుకు దేవుడు అవును, యథార్థహృదయముతో దీని చేసితివని నేనెరుగుదును; మరియు నీవు **నాకు విరోధముగా పాపము చేయకుండ నేను నిన్ను అడ్డగించితిని;** అందుకే నేను నిన్ను ఆమెను ముట్టనియ్యలేదు

**హెచ్చరిక :-**

**1. యెహోవాకు విరోధమైన జ్ఞానము నిలువదు:- సామె 21:30**

**యెహోవాకు విరోధమైన** జ్ఞానమైనను వివేచనయైనను, ఆలోచనయైనను నిలువదు.

**2. పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడు వానికి పాపక్షమాపణ లేదు:- మత్త 12:32**
మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాప క్షమాపణ కలదు గాని **పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి** ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాప క్షమాపణ లేదు.

**ఒప్పుకోలు:-**

**కీర్త 51:4** నీకు కేవలము **నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను.** నీ దృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను. కావున ఆజ్ఞ ఇచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా అగపడుదువు తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా అగపడుదువు.

**దేవుని ప్రజలకు వాగ్దానము:- యెష 54:17**
నీకు **విరోధముగా** రూపింపబడిన యే ఆయుధమును వర్ధిల్లదు. న్యాయవిమర్శలో నీకు దోషారోపణ చేయు ప్రతి వానికి నీవు నేరస్థాపన చేసెదవు. యెహోవా యొక్క సేవకుల నీతి నా వలన కలుగుచున్నది. ఇది వారి స్వాస్థ్యము, ఇదే యెహోవా వాక్కు.

**ముగింపు:-**

**సాతానుకున్న ప్రత్యేక లక్షణాలు :-**

**a)సాతాను సాతానుకు విరోధముగా పనిచేయడు:- మత్త 12:25,26**
ఆయన వారి తలంపులు నెరిగి వారితో ఇట్లనెను. తనకు తానే **విరోధముగా** వేరుపడిన ప్రతి రాజ్యము పాడైపోవును. తనకుతానే **విరోధముగా** వేరుపడిన యే పట్టణమైనను ఏ యిల్లయినను నిలువదు. సాతాను సాతానును వెళ్లగొట్టిన యెడల తనకు తానే విరోధముగా వేరుపడును; అట్లయితే వాని రాజ్యమేలాగు నిలుచును?దేవుని సేవకులు, పిల్లలు, సంఘాలు ఒకరికి విరోధముగా మరొకరు కార్యాలు చేస్తున్నారు. సాతానుకు ఎంత ఒద్దికో చూడండి.

**b)యేసయ్య సిలువ ద్వారా చేసిన గొప్పకార్యము:- కొలస్సీ 2:13-15**
దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన **మన మీద ఋణముగాను మనకు విరోధము** గాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దాని మీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తి వేసి మన అపరాధములన్నిటిని క్షమించి........

సాతాను సాతానుకు విరోధముగా పనిచేయడు. ఎందుకంటే వాని రాజ్యము నిలువదు. గానీ దేవుని ప్రజలు దేవుని ప్రజలకు విరోధముగా అనేక కార్యాలు చేస్తున్నారు. విశ్వాసులు విశ్వాసులకు, సేవకులు, సేవకులకు అందరు కలిసి దేవుని సంఘములకు, దేవుని వాక్యమునకు, దేవునికి విరోధముగా అనేకమైన కార్యాలు చేస్తుండటము మనము చూస్తున్నాం.

ప్రియమైన క్రైస్తవమా దేవునికి విరోధమైన జీవితంలో నుండి విడుదల పొంది, దేవుని యెదుట తప్పిదము ఒప్పుకొని ఆయన వాగ్దానాన్ని స్వతంత్రించుకొని దేవుని రాజ్యమునకు వారసులము అవుదాం.అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక! ఆమేన్...